# జగనన్న ఆరోగ్య సురక్షతో ఇళ్ల వద్దకే వైద్యం

**మైదుకూరు :** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగుల ఇళ్ల వద్దకే వైద్య సేవలు వచ్చాయని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మిట్టమానుపల్లె సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. శిబిరంలో రోగుల నమోదు కార్యక్రమాన్ని, వైద్య పరీక్షలను, రక్త పరీక్షలను, మందుల పంపిణీని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వ్యవసాయశాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఇగరం రెడ్డి తిరుపాల్ రెడ్డితో కలసి పరిశీలించారు. శిబిరంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పలువురు రోగులతో మాట్లాడారు. వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మదీనా దస్తగిరి, స్థానిక నాయకులు బొర్ర సాంబశివారెడ్డి, మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ ఏడీఏ కృష్ణమూర్తి, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పేదలకు మెరుగైన వైద్యం**

**బ్రహ్మంగారిమఠం :** ప్రతి నిరుపేదకు మెరుగైన వైద్యం అంచాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం బండలకేంద్రమైన బి.మఠంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. వైద్యం కోసం వచ్చిన రోగులతో వైద్య సదుపాయాల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

**ప్రజలకు ఉపయోగకరం**

**చాపాడు:** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగకరమని జేసీఎస్ మండల కన్వీనర్ రామోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెదురూరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ పరిధిలో 403 మందికి కంటి, గుండె సంబంధిత, బీపీ, సుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు తెలిపారు. ప్రతి గ్రామంలో జరిగే ఈ శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం రోగులకు జగనన్న సురక్ష మందుల కిట్‌లు, వృద్ధులకు, విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేష్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు యామిని, సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ శివ, వైద్యాధికారులు శ్రీవాణి, ఓబులేసు, ఆప్తాలమిక్ ఆఫీసర్ తేజ, ఎంపీహెచ్ఓ రాఘవయ్య పాల్గొన్నారు.



మైదుకూరు : వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తిరుపాల్ రెడ్డి

**ప్రజల వద్దకే వైద్యసేవలు బద్వేలు మండలంలో..**

**బద్వేలు అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వై.చంద్రహాసరెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని అనంతరాజుపురం పంచాయతీ లక్ష్మిపాలెం సచివాలయంలో నిర్వహించిన శిబిరాన్ని పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలను రోగుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రసాద్, సర్పంచ్ గంగమ్మ, ఉప సర్పంచ్ కుప్పాలరమణ, ఎంపీడీఓ నూర్జహాన్, మండల స్పెషలాఫీసర్ ఖాదర్‌బాషా, వైద్యాధికారులు డాక్టర్ ప్రీతి, డాక్టర్ నర్మద, డాక్టర్ వినయ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సీహెచ్ఓ చంద్రావతి, సూపర్‌వైజర్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల ఇంటి వద్దకే జగనన్న ఆరోగ్య సురక్ష**

**పోరుమామిళ్ల :** గతంలో ఎవ్వరూ ఆలోచించని, అమలు చేయని విధంగా రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ–2 చెన్ను రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం గానుగపెంటలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్యాధికారులు మేరి ఎలీషా, విష్ణువర్ధన్‌రెడ్డి, సందీప్, నిఖిల్ పాల్గొని 410 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, వీరభద్రుడు, ఎంపీటీసీ క్రిష్టారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు వెంగళరెడ్డి, ఎంపీడీఓ వరప్రసాదరావు, అధికారులు పాల్గొన్నారు.

**350 మందికి వైద్యపరీక్షలు**

**గోపవరం :** మండలంలోని బ్రాహ్మణపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 350 మందికి డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే స్థానిక వైద్యాధికారులతోపాటు కడప రిమ్స్ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ కలువాయి లక్ష్మిదేవి, మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ, తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, ఆర్ఐ అమర్‌నాథరెడ్డి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా శిబిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

**జగనన్న ఆరోగ్య సురక్షతో ఎంతో లబ్ధి**

**బి.కోడూరు :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని సింగిల్‌విండో అధ్యక్షుడు ఒ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని మున్నెల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 340 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షుడు ఓ.మాధవరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ చెన్నారెడ్డి, మండల తహసీల్దారు విద్యాసాగర్, వైద్యాధికారులు వినీత్‌కుమార్‌రాజు, ఉదయ్‌కిరణ్, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**పేదల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష**

**కలసపాడు :** పేదప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలి సుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మహానందిపల్లె గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 357 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 6 మందిని మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేశారు.



బద్వేలు అర్బన్: మందులు పంపిణీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి



ప్రొద్దుటూరు క్రైం : సిబ్బందికి సూచనలు ఇస్తున్న స్పెషల్ ఆఫీసర్ సురేష్‌రెడ్డి

**జగనన్న సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం**

**ప్రొద్దుటూరు క్రైం :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ వై సురేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కామనూరు పీహెచ్‌సీ పరిధిలో ఉన్న యానాది కాలనీ, లింగారెడ్డి కొట్టాల వాసుల కోసం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం–2లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో 473 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు హనీఫ్‌బాబా, నజీర్‌బాషా, షేక్ జరీనా, షేక్ హుసేన్‌బాషా, కంటి వైద్యుడు పవన్‌కుమార్‌లు వైద్య సేవలు అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి ఆధ్వర్యంలో ప్రత్యేక పోషకాహార విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి మోషె పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### మార్కెట్లోకి హోండా ఎస్పీ 160 మోటార్ బైక్



స్కూటీ గురించి వివరిస్తున్న జనరల్ మేనేజర్ సందీప్‌కుమార్

**ప్రొద్దుటూరు క్రైం :** ఎంఆర్ హోండా షోరూం ఆధ్వర్యంలో కంపెనీ కొత్తగా రూపొందించిన హోండా ఎస్పీ 160 బైక్‌ను మంగళవారం జనరల్ మేనేజర్ సందీప్‌కుమార్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బైక్ ఇంజిన్ కెపాసిటి 160 అని తెలిపారు. విజయదశమి సందర్భంగా మేళా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మూడు రోజుల పాటు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ఉద్యోగులు, పలు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

**అట్లూరు :** రాష్ట్రస్థాయి వాలీబాల్ అట్లూరు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ఐ.చందన ప్రతిభ కనబరచినట్లు ఆపాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఫణిశ్రీ, పీఈటీ ప్రమీళా తెలిపారు. మైదుకూరులోని మేదా డిఫెన్స్ అకాడమీలో ఈ నెల 7 నుంచి 9 వరకు 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్–17 వాలీబాల్ పోటీలు జరిగాయన్నారు. పోటీలలో చందన పాల్గొని ప్రతిభ కనబరిచిందని తెలిపారు. మంగళవారం విద్యార్థినిని అభినందించడంతోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

**జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక**

**బద్వేలు అర్బన్ :** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.అజయ్‌కుమార్ అనే విద్యార్థి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

### రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**ప్రొద్దుటూరు కల్చరల్ :** స్థానిక వైవీఎస్ మున్సిపల్ హైస్కూల్ జవహర్ బాలకేంద్రం విద్యార్థిని హేమశ్రీ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు మాస్టర్ మునీశ్వర్ తెలిపారు. కడప స్పోర్ట్స్‌స్కూల్‌లో మంగళవారం జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జిల్లాస్థాయి బాక్సింగ్ అండర్–17 బాలికల పోటీలలో హేమశ్రీ ప్రతిభ కనపరచి ప్రథమ స్థానంలో నిలిచింది. త్వరలో విజయనగరం జిల్లాలో జరిగే 67వ ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి పోటీలలో హేమశ్రీ పాల్గొననుంది. ఈ విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు కాశీప్రసాదరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

### క్రీడాసామగ్రి పంపిణీ

**ప్రొద్దుటూరు కల్చరల్ :** స్థానిక రామేశ్వరంలోని వికాస్‌విహార్ మానసిక దివ్యాంగ పాఠశాలలోని విద్యార్థులకు ప్రపంచ మానసిక దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా మంగళవారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాసామగ్రి, ఆటవస్తువులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు సరస్వతీ రెడ్డి, సెక్రటరీ ఉషారాణి మాట్లాడుతూ మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. మానసిక దివ్యాంగులకు పోటీలను నిర్వహించి అందరికి చాక్లెట్లు, బిస్కెట్‌లను అందచేశారు. ఇన్నర్‌వీల్ సభ్యులు కళ్యాణి, మణికృప, ప్రీతివిష్ణు, ఉపాధ్యాయులు ఝాన్సీలక్ష్మి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులకు మందుల పంపిణీ

**బద్వేలు అర్బన్ :** ఆరోగ్యభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నిరాశ్రయుల వసతి గృహంలోని వృద్ధులకు పెయిన్ రిలీఫ్ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు రహీమ్ మాట్లాడుతూ వృద్ధులు వయోభారం కారణంగా మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందేందుకు వీలుగా పెయిన్ రిలీఫ్ మందులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం వృద్ధులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిడుగు వెంకటసుబ్బారెడ్డి, పక్కీరయ్య, విశ్వనాథరెడ్డి, రాజారెడ్డి, సిద్దారెడ్డి, వసతి గృహం నిర్వాహకులు పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మంచినీటి సమస్య పరిష్కారం

**పోరుమామిళ్ల :** మండలంలోని అక్కలరెడ్డిపల్లె పంచాయతీలో బోర్లు చెడిపోయి నీటి సమస్య తలెత్తడంతో మంగళవారం సర్పంచ్ గోపాలమ్మ స్వంత నిధులు ఖర్చు చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అక్కలరెడ్డిపల్లె, జిల్లెల్ల గ్రామాల్లో మోటార్లు చెడిపోయి ప్రజలకు నీటి సమస్య తలెత్తగా, పంచాయతీలో నిధులు లేకపోవడంతో ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని తన స్వంత నిధులతో కొత్త మోటారు ఏర్పాటు చేసి నీటి సమస్య తీర్చడం జరిగిందని ఆమె అన్నారు.

### మద్యం బాటిళ్లు స్వాధీనం

**చాపాడు :** మండల పరిధిలోని వి.రాజుపాళెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మస్తాన్ వలిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలిలా.. మంగళవారం సాయంత్రం గ్రామంలో నిఘా పెట్టగా మద్యం బాటిళ్లు అమ్ముతూ మస్తాన్ వలి పట్టుబడ్డాడు. అతని నుంచి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## దసరా ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ప్రొద్దుటూరు క్రైం :** గతేడాది లాగే ఈ ఏడాది కూడా దసరా ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణాకుమార్ తెలిపారు. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఆలయాల కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఆలయంలోనూ పటిష్టమైన క్యూ లైన్ కోసం బారీకేడ్లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఆలయాల్లోనూ, పరిసర ప్రాంతాల్లో లైటింగ్ ఉండేలా కమిటి సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు సూచనలు, సలహాలు ఇవ్వడానికి మైక్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దర్శనం ముగిసే వరకు మహిళలకు, చిన్న పిల్లలకు జాగ్రత్తలను తెలియచేస్తూ మైక్ అనౌన్స్‌మెంట్ చేస్తుండాలని సూచించారు. ఆలయాల వద్ద కమిటీ ఆధ్వర్యంలో తప్పకుండా వాలంటీర్లను నియమించుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమిటి సభ్యులు, పోలీసులు శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కమిటి సభ్యులు, సీఐలు యుగంధర్, రాజారెడ్డి, ఇబ్రహీం, నారాయణ యాదవ్, రమణారెడ్డి పాల్గొన్నారు.



ఆలయాల కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఏఎస్పీ ప్రేరణాకుమార్

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి

**బద్వేలు అర్బన్ :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని అర్బన్ సీఐ పి.యుగంధర్ పేర్కొన్నారు. స్థానిక అర్బన్ స్టేషన్ ఆవరణలో మంగళవారం బద్వేలు నుండి వివిధ పల్లెలకు వెళ్లే ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లోపం, మితిమీరిన వేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై ఆటోడ్రైవర్లు దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా పల్లెలకు వెళ్లే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదని హెచ్చరించారు. త్వరలోనే పోలీసుశాఖ తరఫున అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న ఆటోలకు నెంబర్లు కేటాయిస్తామని, వారు మాత్రమే ఆటోలను తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సి.వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుళ్లు ఓబులేసు, హోంగార్డు వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న అర్బన్ సీఐ యుగంధర్

## ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

**కలసపాడు :** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎస్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జె.కవిత, స్కూల్ అసిస్టెంట్ వి.సలోమి, సత్యవతి, ఎస్జీటీ ఎస్.శివారెడ్డి, వాకా చంద్రశేఖర్‌లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.ప్రేమ్‌సాగర్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ఎస్టీయూ నాయకులు సత్యనారాయణ, వెంకటరెడ్డి, బాలచెన్నయ్య, సభ్యులు శివారెడ్డి, సత్యనారాయణ, పాండు, బాలరాజునాయక్, రామసుబ్బయ్య, ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డి, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

## మహిళ కడుపులో 19 కిలోల కణతి

**ప్రొద్దుటూరు క్రైం :** ఒక మహిళకు అరుదైన ఆపరేషన్‌ను నిర్వహించి ఆమె కడుపులో నుంచి 19 కిలోల కణతిని తొలగించారు. ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి చేరిన ఆమెకు డాక్టర్ అర్చన శస్త్ర చికిత్స చేశారు. బాధితురాలు తెలిపిన మేరకు.. చాపాడు మండలంలోని సిద్దారెడ్డిపల్లెకు చెందిన ఎం లక్ష్మీదేవి కొన్నేళ్ల నుంచి కడుపునొప్పితో బాధ పడేది. ఈ క్రమంలో ఆమె ఏడాది క్రితం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకోగా కడుపులో గడ్డ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కనీస అవగాహన లేని కారణంగా ఆమె కడుపులో ఉన్న గడ్డను పట్టించుకోలేదు. గడ్డ పెరుగుతూ రావడంతో ఊపిరి తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ క్రమంలో తీవ్ర ఆయాసంతో ఉన్న ఆమెను ప్రొద్దుటూరులోని సాయిశ్రీ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లారు. డాక్టర్ అర్చన ఆమెకు శస్త్ర చికిత్స చేసి కడుపులో ఉన్న 19 కిలోల కణతిని తొలగించారు.



లక్ష్మీదేవి కడుపులో నుంచి తొలగించిన 19 కిలోల కణతి

## విద్యుత్ సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే సమీక్ష

**మైదుకూరు :** నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారంపై మంగళవారం సాయంత్రం అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ ఈఈ రామిరెడ్డి, ఏడీఈ శ్రీనివాసులురెడ్డి, విద్యుత్ ఏఈలతో ఎమ్మెల్యే విద్యుత్ సమస్యలపై మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా ఆయా మండలాల్లో పర్యటించినప్పుడు ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించారా లేదా అని అధికారులను ఎమ్మెల్యే అడిగారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. లో ఓల్టేజి తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు త్వరగా చేయాలని సూచించారు.

## అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి చేయాలి

**బ్రహ్మంగారిమఠం :** ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠంలోని యోగివేమారెడ్డి నిత్య అన్నదాన సత్రం అభివృద్ధికి నూతన పాలక మండలి కృషి చేయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం బి.మఠంలో అన్నదాన సత్రం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారు నడియాడిన చోట రెడ్ల సోదరులు ఐక్యంగా దాదాపు 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన నిత్యఅన్నదాన సత్రం ఎంతగానో అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్ల అన్నదాన సత్రం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి మాట్లాడుతూ అన్నదాన సత్రం అభివృద్ధికి రూ. 11 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి శేషారెడ్డి పేరున ముగ్గురు సోదరులు కలిపి రూ. 5లక్షలు విరాళం ప్రకటిస్తున్నాం అన్నారు. అలాగే పలువురు రెడ్డి సోదరులు రూ.10వేల నుంచి 1లక్ష వరకు విరాళాలు ప్రకటించారు. మండల బీసీనాయకుడు రాజానాయుడు రూ. 1లక్ష ప్రకటించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం**

ప్రముఖ పుణ్యక్షేత్రం మండలకేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని యోగి వేమారెడ్డి రెడ్ల అన్నదాన సత్రం నూతన పాలక మండలి మంగళవారం స్థానిక అన్నసత్రంలో అట్టహాసంగా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం జరిగింది. రెడ్ల నిత్య అన్నదాన సత్రం నూతన అధ్యక్షుడిగా పెండ్లిమర్రి మండలం చెన్నంరాజుపల్లె నివాసి పెద్దిరెడ్డి గంగిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నరసారావుపేటకు చెందిన కోటిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా చౌదరవారిపల్లెకు చెందిన అంకిరెడ్డిపల్లె చిన్న ఓబుల్‌రెడ్డి, కోశాధికారిగా సోమిరెడ్డిపల్లెకుచెందిన యత్తపు సుబ్బారెడ్డితో పాటు మరి కొంతమంది ప్రమాణ స్వీకారం చేశారు.

**ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు**

**ఖాజీపేట :** ప్రతి కుటుంబానికి ఎదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఖాజీపేట మండలం నాగసానిపల్లె పంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న గ్రామ సురక్షా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రోగులకు అందే వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను తెలుగుదేశం పార్టీ మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను వందశాతం పూర్తి చేసిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి అందరికీ అందుబాటులోకి నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు తిరిపాల్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, నాగసానిపల్లె సర్పంచ్ నక్కా రమాదేవి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, నాగసానిపల్లె నాయకుడు సుధాకర్ పాల్గొన్నారు.

### నేడు కొండూరులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

**అట్లూరు :** మండల పరిధిలోని కొండూరు సచివాలయం పరిధిలోని యూపీ స్కూల్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ సుజాతమ్మ పేర్కొన్నారు. ఆరోగ్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు తెలియజేశారు.

**నేడు రెడ్డికొట్టాలలో..**

**కాశినాయన :** మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మైథిలి తెలిపారు. సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నేడు కొత్రపాడులో..**

**రాజుపాళెం :** మండలంలోని కొత్రపాడు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ శిబిరానికి ప్రత్యేక వైద్యులు వస్తారని, రోగులు వచ్చి చికిత్సలు చేయించుకోవాలని వారు సూచించారు.

### రేపు డయల్ యువర్ డీఎం

**మైదుకూరు :** మైదుకూరు ఆర్టీసీ డిపో పరిధిలోని సమస్యలను తెలిపేందుకు గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రయాణికులు ఆయా రూట్లలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తేవాలని డీఎం పేర్కొన్నారు. ప్రయాణికులు 99592 25781 నంబర్‌కు సమస్యలను తెలియజేయాలని కోరారు.

### ప్రొద్దుటూరు బీజేపీ నాయకులకు పార్టీ పదవులు

**ప్రొద్దుటూరు క్రైం :** ప్రొద్దుటూరులోని పలువురు బీజేపీ నాయకులకు పార్టీ పదవులను కేటాయించారు. బీజేపీ పట్టణాధ్యక్షుడుగా ఉన్న సుబ్రమణ్యంను జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆదర్శాలను అనుసరిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## దిశ యాప్‌పై అవగాహన

**చాపాడు:** దిశ యాప్ వినియోగంపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మైనుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు దిశ చట్టం, సెల్‌ఫోన్‌లో యాప్ వినియోగం, సైబర్ నేరాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం ప్రభుత్వం దిశ చట్టం తీసుకువచ్చిందన్నారు. దీనిని సెల్‌ఫోనులో యాప్ ద్వారా వినియోగించుకోవచ్చన్నారు. ఎలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న యాప్‌ను వినియోగిస్తే పోలీసులకు తెలుస్తుందన్నారు. ఇదే క్రమంలో సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోను ద్వారా అపరిచిత కాల్స్ వస్తుంటాయని, ఓటీపీలు అడిగితే చెప్పరాదన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం గౌస్ మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మైనుద్దీన్

## వైఎస్సార్ బీమా రూ.5 లక్షలు మంజూరు

**మైదుకూరు :** మండలంలోని పప్పనపల్లె ఎస్సీ కాలనీకి చెందిన ఇల్లూరు రూత్‌కు వైఎస్సార్ బీమా కింద ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసింది. కొద్ది రోజుల కిందట ఆమె భర్త ఇల్లూరు వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వైఎస్సార్ బీమా పరిహారాన్ని మంజూరు చేసింది. మంగళవారం మిట్టమానుపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మృతి చెందిన వెంకటేష్ భార్య రూత్‌కు బీమా మంజూరు పత్రాన్ని అందేశారు. ఆమెకు వితంతు పింఛన్‌ను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల కోసం కేసీ కెనాల్‌కు సాగునీరు

**చాపాడు :** కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలో సాగైన ఆరుతడి పంటలకు నీటి తడుల కోసం రాజోలి ఆనకట్టు నుంచి అధికారులు సాగునీటి విడుదల చేసినట్లు కేసీ కెనాల్ డీఈఈ బ్రహ్మారెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రాజోలి ఆయకట్టు పరిధిలోని సాగైన ఆరుతడి పంటలకు నీటి తడులు అందించాలనే ఉద్దేశంతో ప్రజాప్రతినిధులు సూచనలతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకూ నీటి విడుదల చేశామన్నారు. రాజోలి నుంచి 400 క్యూసెక్కుల నీటిని కేసీ ప్రధాన కాలువకు విడుదల చేశామని, రేపటి నుంచి మరి కొంత నీరు విడుదల చేస్తామన్నారు. 10 రోజుల పాటు నీటి సరఫరా ఉంటుందని, ఆరుతడి పంటలకు నీటిని వినియోగించుకోవాలన్నారు. రైతులు వరి సాగు చేసుకోరాదని కేసీ కెనాల్ డీఈఈ తెలిపారు.



రాజోలి ఆనకట్ట వద్ద కేసీ కెనాల్ ప్రధాన కాలువలో నీటి ప్రవాహం

## జాతీయ విద్యావిధానాన్ని ఉపసంహరించుకోవాలి

**పోరుమామిళ్ల :** జాతీయ విద్యా విధానం అమలు వల్ల విద్యారంగం ప్రమాదపు అంచుల్లో ఉందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్నందున పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రయోజనంగా ఉండిందని, ఇప్పుడు విలీన ప్రక్రియ వల్ల ప్రాథమిక విద్యార్థులు దూరంలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లలేక ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారన్నారు. నాడు–నేడుతో కళకళలాడుతున్న ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయన్నారు.